క్లుప్తంగా

ఎలక్ట్రిక్ స్కూటీలు అందజేయాలి



కడా అధికారికి వినతిపత్రం అందజేస్తున్న దివ్యాంగులు

దౌల్తాబాద్: మండలంలో అర్హులైన దివ్యాంగులకు ఎలక్ట్రిక్ స్కూటీ అందజేయాలని సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కడా అధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతీ మండలంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వ భవనాలు నిర్మించాలని కోరారు. దీనికి స్పందించిన కడా అధికారి వెంకట్‌రెడ్డి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తిమ్మారెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి విరమణ సహజం

ఎంపీడీఓ సత్తయ్య



రాఘవేంద్రాచారిని సన్మానిస్తున్న అధికారులు, తదితరులు

పూడూరు: విధినిర్వహణలో విరమణ సహజమని ఎంపీడీఓ సత్తయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహించిన రాఘవేంద్రాచారికి సన్మాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. అనంతరం రాఘవేంద్రాచారి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలు సాధించొచ్చన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రాఘవేంద్రాచారిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు సన్మానించారు.

అర్హులకు సంక్షేమ పథకాలు



లబ్ధిదారుడికి చెక్కు పంపిణీ చేస్తున్న రాజు తదితరులు

పరిగి: అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని మాజీ ఎంపీటీసీ రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని అన్నారు. మెరుగైన వైద్యం కోసం ఈ ఫండ్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పురుషోత్తంరెడ్డి, సత్యనారాయణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

అనంతగిరి: క్రీడల్లో గెలుపోటములు సహజమని మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్‌లోని బ్లాక్ గ్రౌండ్‌లో నెహ్రూయువజన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్వామి వివేకనంద జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ అధికారి ఐజయ్య,పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 'తపస్' కృషి

బొంరాస్‌పేట: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తపస్ పని చేస్తుందని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల విద్యావనరుల కేంద్ర వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాకారం మల్లయ్య మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యా ర్థులకు బోధిస్తూ, చిత్త శుద్ధితో సంఘం పని చేస్తుందన్నారు. ఎంఈఓ హరిలాల్, తపస్ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, బా కారం చంద్రశేఖర్, శ్రీప్రియ, భాను, లక్ష్మి, సంతోష, అనూష, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, నాయకులు రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.



అనంతగిరి: వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకోవడానికి క్యూలో భక్తులు



తాండూరు: సతీమణి అరుణ, కుమారుడు అవినాశ్‌రెడ్డితో కలిసి తిరుమల సన్నిధిలో తాండూరు ఎమ్మెలే బీఎమ్మార్



తాండూరు రూరల్ దస్తగిరిపేట్‌లో భక్తుల రద్దీ

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి



తాండూరు రూరల్ :దస్తగిరిపేట్‌లో భక్తుల క్యూలైన్

నియోజకవర్గంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొడంగల్‌లో పద్మావతీ సమేత శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దేవేరుల సమేత శ్రీ మలయప్ప స్వామి ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తాండూరులోని తిరుమల పుణ్యక్షేత్రంలో శాసన మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి రమణారెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సతిమణి అరుణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



అనంతగిరి: వికారాబాద్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో క్యూలో భక్తులు



తాండూరు: తిరుమల శ్రీవారి సన్నిధిలో కుటుంబ సభ్యులతో పట్నం మహేందర్‌రెడ్డి



కొడంగల్: ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న స్వామివారు



పరిగి: ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

పౌష్టికాహారం వడ్డించాలి



కొడంగల్: విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్



యాలాల: మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్న ఆర్‌ఐ సాయిచరణ్

తాండూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన విషయంలో నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాని ఎంపీడీఓ విశ్వప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఖాంజాపూర్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. ఖాంజాపూర్ పాఠశాలలో బియ్యం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్: పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహాన్ని తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ ఉషశ్రీ శుక్రవారం తనిఖీ చేశారు. వసతి గృహంలో వంటగదిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బియ్యం ఇతర నిత్యావసర సరుకులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

యాలాల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో ఇబ్బందులు సృష్టిస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవని యాలాల ఆర్‌ఐ సాయిచరణ్ పేర్కొన్నారు. మండలంలోని జుంటుపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ఆయన వెంట వీఆర్‌ఏ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మోమిన్‌పేట: విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు ఎంపీడీఓ విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించుకుంటూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని మెను ప్రకారం పెట్టాలన్నారు. తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి, ఎంఈఓ మల్లేశం, మండల శాఖ అధ్యక్షుడు పట్లోళ్ల అరుణ్‌కుమార్, ప్రదాన కార్యదర్శి రమేశ్ పాల్గొన్నారు.

క్రీడలతో ఆహ్లాదం ఆరోగ్యం

కుల్కచర్ల: క్రీడలతో ఆహ్లాదం ఆరోగ్యం చేకూరుతుందని బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు మఠం రాజశేఖర్ అన్నారు. శుక్రవారం చౌడాపూర్‌లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలతో శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజిరెడ్డి, పాల నర్సింలు, శివకుమార్, దాసు, ముబీన్, రాజు, బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్‌లో..

తాండూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు క్రీడల్లో రాణించాలని కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం ఇందూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీనివాస్, శ్రవణ్, మహేష్, నవీన్, బాలు, ప్రమోద్, బాలరాజు, చంటి, సునీల్‌లు పాల్గొన్నారు.

'లక్ష డప్పుల'ను జయప్రదం చేయండి

కుల్కచర్ల: లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమానికి దళిత ప్రజానీకం పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాములు, శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ నెల 12న ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగని వెంకట్రాములు, మొగులయ్య, జి.నర్సింలు, జె.వెంకటయ్య, యాదగిరి, బాబు తదితరులు పాల్గొన్నారు.



తాండూరు రూరల్: స్వామి వివేకానంద స్కూల్లో ముగ్గులను తిలకిస్తున్న విద్యార్థులు



పూడూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక పండుగలు

ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



దుద్యాల్: ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

తాండూరు రూరల్: సంక్రాంతికి ముందే పాఠశాలల్లో పండుగ వాతవారణం నెలకొంది. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పండగ ప్రాముఖ్యతను వారికి తెలియజేశారు.

పూడూరులో..

పూడూరు: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక పండుగలని మండల విద్యాధికారి సాయిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఆవరణ అంతా ముగ్గులతో నిండిపోయింది. దీంతో ఇక్కడ పండుగా వాతావరణం నెలకొందన్నారు. విద్యార్థులు రకరకాల ముగ్గులు వేసి ప్రతిభ చూపారు. అనంతరం ఉత్తమ ముగ్గులను ఎంపిక చేశారు.సెలవుల అనంతరం బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఅంజిలయ్య,ఉపాధ్యాయులు సంతోషమ్మ, మాణిక్యచారి, పుష్పలత, లక్ష్మి, నిఖిల, అస్మాబేగం, మాధవరెడ్డి, శివకుమార్, శివయ్య ,యువజన నాయకులు పాల్గొన్నారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: మండల కేంద్రంలోని నేతాజీ పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల రంగవల్లులను వేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాఘవేందర్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ బలోపేతమే లక్ష్యం

జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాశ్ మాదిగ



నూతన గ్రామ కమిటీతో సుభాశ్‌మాదిగ

బొంరాస్‌పేట: గ్రామాల్లో ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయడమే లక్ష్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో గ్రామ కమిటీలను నియమిస్తున్నామన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో నూతన గ్రామ కమటీని ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సుభాష్ మాదిగా మాట్లాడారు. మాదిగలను చైతన్యం చేయడంతో పాటు ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేసే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బందెయ్య...

గ్రామ అధ్యక్షుడిగా తుప్పుడు బందెయ్య, ఉపాధ్యక్షుడిగా రాములు, కార్యదర్శిగా దస్తయ్య, సహాయ కార్యదర్శిగా జోగు రాములు, కోశాధికారిగా చింత కింది వెంకటయ్య, సలహాదారులుగా గోలెపు శివయ్య, దావుల బందెయ్య, తుప్పుడు వెంకటేశ్, అశోక్, వెంకటయ్య, అంజయ్యలు ఎన్నికయ్యారు.

సంక్షిప్త వార్తలు

• నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్: పట్టణంలోని కార్గిల్ కాలనీలో లైన్ షిఫ్టింగ్ పనులు చేపడుతున్నందునా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ మహిపాల్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

• అపార్ నంబర్ నమోదు తప్పనిసరి

దౌల్తాబాద్: ప్రతీ విద్యార్థి యొక్క అపార్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేయాలని, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ వెంకట్‌స్వామి తెలిపారు. శుక్రవారం ఎంఆర్‌సీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతీ విద్యార్థికి ఒక నంబర్ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నిర్దేశించిన అపార్ కోడ్‌లో వివరాలు మోదుచేయాలన్నారు.

• బీజేపీలో కష్టపడి పనిచేస్తే గుర్తింపు

కుల్కచర్ల: బీజేపీలో కష్టపడి పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రహ్లాదరావు, పాండు గౌడ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల అధ్యక్షుడిగా ఎన్నికైన జి.వెంకటయ్యను శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ బీజేపీయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర టెలీకాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఘణపురం వెంకటయ్య, రాష్ట్ర నాయకులు రాములు, జిల్లా కార్యదర్శి విజయసాయి, కార్యవర్గసభ్యులు మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

• విద్యార్థుల అభ్యున్నతి కృషి



దిర్సంపల్లి పాఠశాలకు కుర్చీలు బహూకరిస్తున్న శాంతకొండారెడ్డి

దోమ: విద్యార్థుల అభ్యున్నతికి సహాయ సహకారాలు అందిస్తానని మాజీ సర్పంచ్ శాంతకొండారెడ్డి అన్నారు. శుక్రవారం దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.13వేలతో కుర్చీలు కొనుగోలు చేసి పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి అవసరమైన సహకారాలను అందించేందుకు అనునిత్యం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నవాజ్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శిరిషహన్మంతు, మాజీ స్కూల్ చైర్మన్ నర్సింహులు, నేతలు ఖాజ, వెంకటయ్య, బాలకృష్ణ, చెన్నారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

• పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

అనంతగిరి: 104 ఉద్యోగులకు పెండింగ్ వేతనా లను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ డీయంహెచ్‌ఓ వెంకటరవణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు సకాలంలో రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 104 యూనియన్ జిల్లా అధ్యక్షుడు తుకారం, కార్యదర్శి మహేందర్, వినోద, గోవర్ధన్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మురళి, నరేష్, లాలప్ప, ప్రసాద్, గౌరీ శంకర్, యూసుఫ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

• పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన

దుద్యాల్: మండలంలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన రైతులకు పామాయిల్ సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. మండలంలోని ఈర్లపల్లి, సంత్రకుంట గ్రామాలకు చెందిన రైతులను శుక్రవారం నారాయణ పేట్ జిల్లా మరికల్, జిన్నారం గ్రామాలకు తీసుకెళ్లారు. ఆయా గ్రామాల్లో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతుల పొలాలలకు వెళ్లి క్షేత్ర పరిశీలన చేశారు. ఈ కార్య క్రమంలో ఏఈవో జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

• ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

కొడంగల్ రూరల్: ఆశ వర్కర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని కడా కార్యాలయం ఎదుట ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కడా కార్యాలయ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు స్వాతి, పద్మావతి, అశోక, రాణి, యాదమ్మ, సాయమ్మ, రాధా, అలివేలు, పావని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కడా కార్యాలయ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు